విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు
బ్యూరో, మండలాలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో
ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శుక్రవారం, మే 16 2025 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 215


## అక్కడ చేసినట్లు ఇక్కడ చేస్తే లోపల వేయిస్తా

## అధికారికి సీఎం వార్నింగ్

**హైదరాబాద్ :**హైదరాబాద్ లోని జలసౌధ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అధికారులతో ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ సీఈ రమణారెడ్డిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూ సేకరణ, పునరావాస సమస్యలు పూర్తవగానే పంపుహౌస్‌ల నిర్మాణం మొదలవుతు ందని సీఎం వ్యాఖ్యానించారు. ఆ తర్వాతే పైపుల బిల్లులు వేయాలని సూచించారు. ఇంతకుముందు రమణారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో ఎస్ఈగా పనిచేశారు. ఆ విషయాన్ని గుర్తుచేస్తూ.. అక్కడ చేసినట్లు ఇక్కడ చేస్తే, చర్యలు తప్పవని.. కేసు పెట్టి లోపల వేయిస్తానని సీఎం హెచ్చరించారు.



అంతే కాకుండా కాళేశ్వరం బ్యారేజీ విషయంలో.. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు ఉన్న వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేసులకు సంబంధం లేని వారు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ఒకటికి రెండుసార్లు తప్పులు లేకుండా సరి చూసుకోవాలన్నారు. గతంలో పొరపాట్లు చేసిన వారిపై విజిలెన్స్ కేసులవుతున్నాయన్న విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా పని చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఇక కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాల గురించి అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అవసరం ఉన్నంత వరకే కాంట్రాక్టు సిబ్బందిని తీసుకోవాలని సూచించారు. అందువలన ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని ప్రతిపాదనలు వచ్చాక పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల ఓ అండ్ ఎం పెండింగ్ బిల్లులకు నెలకు రూ.50 కోట్లు, నిర్వహణకు రూ.75 కోట్ల వరకు కేటాయింపులు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు నేడు ఇరిగేషన్ శాఖలో కొత్తగా నియమితులైన ఉద్యోగులకు నియామక పత్రాలను సీఎం స్వయంగా అందజేశారు.

## తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టారు

**: కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి ఆగ్రహం..**



**హైదరాబాద్ :**తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగించారంటూ కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మన ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని తాకట్టుపె ట్టారంటూ ఆగ్ర హం వ్యక్తంచేశారు. మిస్ వరల్డ్ పోటీదా రులు బుధవారం రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మిస్ వరల్డ్ పోటీదారుల పాదాలను.. కొందరు మహిళలతో కడిగించడం పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి ఇది నిదర్శనం అంటూ కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు.రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరమని.. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగిందని.. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అంటూ కిషన్ రెడ్డి అన్నారు.

## ఆ రెండు ప్రాంతాల్లో

## మిస్ వరల్డ్ పోటీదారుల పర్యటన..



**యాదాద్రి:** మిస్ వరల్డ్ పోటీదారులు రెండు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. టూరిజం విలేజ్ పోచంపల్లికి మిస్ వరల్డ్ పోటీదారులు రానున్నారు. పోచంపల్లి సందర్శనకు ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల ప్రతినిధులు వెళ్లనున్నారు. ఇవాళ (మే15) సాయంత్రం 6 గంటల నుంచి పోచంపల్లిలో పలు కార్యక్రమాల్లో అందాల భామలు పాల్గొననున్నారు. ఇక్కత్ పట్టుచీరల నేయడంలో పోచంపల్లి ప్రపంచ ఖ్యాతి పొందింది. నేతన్నలతో మాట్లాడి, చీరలు నేసే విధానం గురించి పోటీదారులు తెలుసుకోనున్నారు.పోచంపల్లి వీధుల్లో పర్యటన, మ్యూజియాన్ని అందాల భామలు సందర్శించనున్నారు. అనంతరం స్థానికులతో వారు మాట్లాడనున్నారు. భూదాన్ పోచంపల్లి ప్రస్థానం, హ్యాండ్లూమ్‌పై ప్రత్యేక వీడియోను ప్రదర్శించనున్నారు. అలాగే యాదగిరిగుట్ట ఆలయానికి మరో మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ల బృందం వెళ్లనున్నారు. ఆలయానికి సాయంత్రం 5 గంటలకు వారు చేరుకుంటారు. ఈ బృందంలో 10 మంది సభ్యులు ఉన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు స్వామి వారి ఆలయాన్ని పోటీదారులు సందర్శించనున్నారు.

## రాహుల్‌పై చర్యలకు రంగం సిద్ధం..

**పాట్నా, మే 15:** తమ ఆదేశాలను ధిక్కరించిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని దర్భంగా జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. గురువారం దర్భంగాలో జిల్లా ఉన్నతాధికారులు విలేకర్లతో మాట్లాడుతూ.. దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్ వద్ద విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమానికి నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీకి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. స్థానిక టౌన్ హాల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్వాహకులకు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం అంబేద్కర్ హాస్టల్ వద్దే విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని అడ్డుకొనేందుక పోలీసు సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ఆ క్రమంలో అంబేద్కర్ హాస్టల్ వద్దకు రాహుల్ గాంధీ వస్తున్న క్రమంలో ఆయన్ని యూనివర్సిటీ గేట్ వద్ద పోలీసులు ఆపే ప్రయత్నం చేశారన్నారు. పోలీసుల ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయని



చెప్పారు. దీంతో యూనివర్సిటీ గేట్ తెరవక తప్పలేదన్నారు. అనంతరం ఖాన్‌కా చౌక్ వద్దకు రాహుల్ చేరుకుని.. అక్కడి నుంచి అంబేద్కర్ హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు కాలినడకన ఆయన చేరుకున్నారని తెలిపారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారని చెప్పారు.మీతో మాట్లాడటానికి, మీరు చెప్పింది వినేందుకు తాను ఢిల్లీ నుంచి వచ్చానని విద్యార్థులకు రాహుల్ గాంధీ వివరించారు. కానీ అధికారులు తానను ఆపేందుకు అడుగడుగునా అడ్డం పడ్డారన్నారు. అలాగే బ్యారికేడ్స్‌ను రహదారులకు అడ్డంగా పెట్టారని చెప్పారు. కానీ తాను మరో మార్గం ద్వారా ఇక్కడికి చేరుకున్నారన్నారు. అంతేకాదు.. తనను ఎవరు ఆపలేరన్నారు. ఎందుకంటే తన వెనుక మీ బలం ఉందని చెప్పారు. దీంతో ప్రపంచంలో ఏ శక్తి తనను ఆపలేదని తెలిపారు.అలాగే బిహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వంతోపాటు ప్రధాని మోదీలపై ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అదే విధంగా కులగణన నిర్వహించేందుకు పార్లమెంట్ సాక్షిగా ఒప్పుకోని ప్రధాని మోదీ.. తన ఒత్తిడి కారణంగా ఈ గణనను నిర్వహించేందుకు సానుకూలంగా స్పందించారని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రధాని మోదీ ప్రభుత్వం.. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, కులగణనతోపాటు నిరుపేదలకు వ్యతిరేకంగా పని చేస్తుందని మండిపడ్డారు. ఈ మోదీ ప్రభుత్వం కేవలం అదానీ, అంబానీ సంస్థలకు అనుగుణంగా మాత్రమే పని చేస్తుందంటూ రాహుల్ గాంధీ ఆరోపించారు.

## దేశంలోనే అతిపెద్ద రూ.22వేల కోట్ల విద్యుత్ ప్రాజెక్ట్..

## ఏపీలో ఆ జిల్లా పంట పండుతుంది

**అమరావతి :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి .తాజాగా అనంతపురం జిల్లాలో భారీ విద్యుత్ ప్రాజెక్టు రాబోతుందని ఏపీ ప్రభుత్వం చెప్పడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోగతిని స్పష్టం చేస్తుంది. గుత్తి మండలం బేతపల్లి లో 22 వేల కోట్ల రూపాయలతో రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేయబోతుంది.ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ప్రోత్సాహకాలుఇది భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక విద్యుత్ కాంప్లెక్స్ అవుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. రేపు మంత్రి లోకేష్ ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా అనేక ప్రోత్సాహకాలను ఇచ్చి ప్రభుత్వం అండగా నిలవనుంది.గతంలో దావోస్ లో జరిగిన



వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో మంత్రి లోకేష్ రెన్యూ చైర్మన్ సుమంత్ సిన్హా మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో, ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక విద్యుత్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి మార్గం సుగమమైంది. దాదాపు ఆరు సంవత్సరాల తరువాత ఈ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి రెడీ అయింది.భారీ విద్యుత్ ప్రాజెక్ట్ ప్లాన్ ఇలాఈ భారీ విద్యుత్ ప్రాజెక్టులో భాగంగా మొదటి 587 మెగావాట్ల సౌర విద్యుత్, అలాగే 250 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసి ఆ తర్వాత వీటిని అప్గ్రేడ్ చేస్తారు. ప్రస్తుతం వీటి కోసం 7,000 కోట్ల రూపాయలు పెట్టుబడిని పెట్టాలని నిర్ణయించారు. ఉన్నతీకరణ లో భాగంగా 1800 మెగావాట్ల సౌర విద్యుత్తు, 1000 మెగావాట్ల పవన విద్యుత్, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ కి దీనిని పెంచుతారు.వైసీపీ ప్రభుత్వం చేసిన పనితో ఆలస్యంగా విద్యుత్ ప్రాజెక్ట్గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో రెన్యూ సంస్థ 777 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల కోసం చంద్రబాబు సర్కారుతో ఒప్పందం చేసుకుంది. కానీ వైసీపీ ప్రభుత్వం పి పి ఏ లను రద్దు చేయడంతో ఆ ప్రాజెక్టు ఏర్పాటు కాలేదు.

## కాంగ్రెస్ నేతలను హెచ్చరించిన ఎమ్మెల్సీ కవిత..

## పింక్ బుక్ పేరు చెప్తా..



**కామారెడ్డి:** బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బెదిరించే కాంగ్రెస్ నేతల పేర్లను పింక్ బుక్‌నమోదు చేస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఈనెల 27న వరంగల్ జరగనున్న బీఆర్ ఎస్ రజతోత్సవ సభకు కార్యకర్తలు రాకుండా కొంత మంది అడ్డుకుంటున్నారని కవిత మండిపడ్డారు. తమ కార్యకర్తలకు ఫోన్లు చేస్తూ బెదిరిస్తున్నారని, వారందరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..”బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. నేను కేసీఆర్? లాగా కాదు.. నేను రౌడీ టైపు. మా నేతలను బెదిరించే అధికారులను, కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అలాంటి వారి పేర్లు పింక్ బుక్‌లో నమోదు చేస్తా. మా పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చింది. అందుకే వరంగల్ రజతోత్సవ వేడుక తెలంగాణ కుంభ మేళా అవుతుంది. ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారు. బాన్సువాడలో ఉపఎన్నిక వస్తే గులాబీ జెండా ఎగరడం ఖాయం. 15 నెలల్లో ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబెల్ బహుమతి ఇవ్వాలి. కాంగ్రెస్ పాలన అంటేనే మాటల ప్రభుత్వం అనేది తేలిపోయింది.

## రాష్ట్రపతికే సుప్రీం పవర్..

### తేల్చిచెప్పిన ద్రౌపది ముర్ము



**ఢిల్లీ :**రాష్ట్రాలు, కేంద్రం పంపించే బిల్లులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో లేని గడువును సుప్రీంకోర్టు ఎలా నిర్ణయిస్తుందని ఆమె ప్రశ్నించారు. ఇటీవల గవర్నర్లు, రాష్ట్రపతి వద్ద బిల్లులు పెండింగులో ఉండిపోవడంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సర్వోన్నత న్యాయస్థానానికి పలు ప్రశ్నలు వేశారు.శాసనసభలు ఒకటికి రెండు సార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్న బిల్లులు తీవ్ర జాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టులో కొద్దిరోజుల క్రితం విచారణ జరిగింది. తమిళనాడు గవర్నర్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నెలకొన్న వివాదంపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా బిల్లులు తొక్కిపెట్టడం సరికాదని భావించిన సుప్రీంకోర్టు నిర్దేశిత కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను పరిష్కరించాలని సూచిస్తూ తీర్పునిచ్చింది. అంతేకాకుండా గతంలో ఎన్నడూ లేనట్లు గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించింది.

## యూటర్న్ తీసుకున్న ట్రంప్..

## భారత్-పాక్ వివాదంపై కొత్త వ్యాఖ్యలు

**అమెరికా:**భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని గతంలో గర్వంగా చెప్పుకున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం యూటర్న్ తీసుకున్నారు. తాను అలా చెప్పలేదని, కానీ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి మాత్రం ప్రయత్నించానని అంటున్నారు. ఈ తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ ఎందుకు మాట మార్చారు? భారత్-పాక్ సంబంధాలపై ఆయన వ్యాఖ్యల ప్రభావం ఏమిటో వివరంగా తెలుసుకుందాం.గతంలో ట్రంప్ మాట్లాడుతూ.. “భారత్, పాక్ మధ్య యుద్ధం వస్తుందని అందరూ అనుకున్నారు. కానీ నేను జోక్యం చేసుకుని ఆ యుద్ధాన్ని ఆపాను” అని చెప్పుకొచ్చారుక అయితే, ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. జమ్మూ కాశ్మీర్ అంశం ద్వైపాక్షిక సమస్య అని, మూడో దేశం జోక్యం అవసరం లేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా, కాల్పుల విరమణ ఒప్పందం కూడా భారత్



కోరిక కాదని చెప్పింది. పాకిస్తాన్ కోరిక మేరకే అది జరిగిందని తెలిపింది.తాజాగా ట్రంప్ తన మాటలను మార్చారు.. ట్రంప్ మాట్లాడుతూ.. “నేను యుద్ధాన్ని ఆపాను అని చెప్పలేదు. కానీ భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి నా వంతు ప్రయత్నం చేశాను” అని అన్నారు. ఇరు దేశాల మధ్య సయోధ్య కుదర్చడానికి తాను కృషి చేశానని, కానీ యుద్ధాన్ని ఆపానని చెప్పలేదని ఆయన కొత్త రాగం పాడుతున్నారు.ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందించారు. భారత్-పాక్ చర్చల్లో మూడో దేశం జోక్యం అవసరం లేదని, భారత్ కేవలం పీవోకే, ఉగ్రవాదం గురించే మాట్లాడుతుందని మంత్రి తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను అప్పగించాలని, ఉగ్రవాద శిబిరాలను మూసివేయాలని ఆయన హెచ్చరించారు.

సింధు జలాల నుంచి ఒక్క చుక్క నీరు కూడా పాకిస్తాన్‌కు ఇవ్వబోమని, కాల్పుల విరమణ పాకిస్తాన్ కోరుకుంటుంది తప్పా భారత్ కాదని జైశంకర్ స్పష్టం చేశారు.ట్రంప్ మాట మార్చడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయంటూ విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్‌తో సంబంధాలను దెబ్బతీయడం ఆయనకు ఇష్టం లేదని అంటున్నారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
శుక్రవారం, మే 16 2025

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే డా. రసమయి జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట, మే 15** ఇల్లంతకుంట మండల కేంద్రంలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా, రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బస్టాండ్ ఆవరణలో పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి రసమయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచ్ లు కెవిఎన్ రెడ్డి, ఉడుతల వెంకన్న, కిషన్ రెడ్డి, మాజీ మండల సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు, అనంతారం మాజీ సర్పంచ్ బొల్లం వెంకటేశం, సావనపెల్లి అనిల్, మాజీ ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు షాదుల్, మీసరగండ్ల అనిల్ కుమార్, ల్యాగల బాగయ్య, బాబుసింగ్, ప్రశాంత్ బాలకిషన్, రఘు, వొల్లల నర్సయ్య, నాయికి భాస్కర్, బొప్ప శ్రీనివాస్, దమ్మని మధు తదితరులు పాల్గొన్నారు.

## వలస కార్మికుల పిల్లలకు విజయవంతంగా విద్యా బోధన






### వారిని చదువు వైపు దృష్టి మళ్లించాం విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మే 15** జిల్లాలోని సుమారు 500 మంది వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలల్లో విజయవంతంగా విద్యాబోధన పూర్తి చేయనున్నామని, కార్మికుల పిల్లలందరినీ చదువు వైపు ఆకర్షించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు, ఉపాధ్యాయులు, యజమానులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలు చదువుకు దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన చేయాలని నిర్ణయించామని అన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటి వారం నుండి బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టి యజమానుల సహకారంతో వీరికి కావలసిన రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, యూనిఫామ్ అందించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్ ఇప్పించామని అన్నారు. డెంటిస్ట్ ద్వారా వైద్య పరీక్షలు చేయించామని చెప్పారు. ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం ఒరిస్సా నుండి పుస్తకాలు తెప్పించి ఇచ్చామని అన్నారు. బ్యాగు స్టేషనరీ, పుస్తకాలు అందజేశామని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేశామని అన్నారు. స్వీయ రక్షణ శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ఉపాధ్యాయులు వీరికి చక్కని విద్యా బోధన అందించారని అన్నారు. అందువల్ల పిల్లలకు పాఠశాల పట్ల, విద్య పట్ల ఇష్టం పెరిగిందని తెలిపారు. వీరు భవిష్యత్తులో వారి రాష్ట్రాలకు వెళ్లిన తర్వాత కూడా చదువుపై దృష్టి ఉంచే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ కొద్దికాలంలోనే వారు చక్కటి విద్యను అభ్యసించారని, పూర్తిస్థాయిలో, పూర్తి విద్యా సంవత్సరం చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యజమానులు, తల్లిదండ్రులు ఈ దిశగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈనెల 24 వరకు తరగతులు ఈ పిల్లలకు కొనసాగుతాయని, చివరి పరీక్ష నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇటుక బట్టి యజమానుల సంఘం అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. జింకల పార్క్ సందర్శన వలస కార్మికుల పిల్లలతో నిర్వహించిన సమావేశం అనంతరం వారిని విద్యా శాఖ అధికారులు జింకల పార్కు, ఉజ్వల పార్క్ సందర్శనకు తీసుకెళ్లారు. పిల్లలు ఉత్సాహంతో పార్కులో ఉల్లాసంగా గడిపారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



### సత్తు శ్రీనివాస్ రెడ్డి ఔదార్యం

**రాజన్న సిరిసిల్ల/తంగాలపెల్లి, మే 15** అనారోగ్య కారణలతో మృతి చెందినా మండేపల్లి గ్రామ పంచాయతీ కార్మికురాలు పోచ ఎల్లవ్వ నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఆర్థిక పరిస్థితి చూసి ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు దాతలు ముందుకొచ్చారు. మృతురాలు ఎల్లవ్వ కుటుంబానికి తనవంతు సహాయంగా 50 ల బియ్యాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. సత్తు శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిషరీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేనీ ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు -ఆసని మహిపాలిరెడ్డి, మండల అధ్యక్షురాలు-హరిక రెడ్డీ, యాస రాజేష్, అమరగొండ బాలయ్య, తంగాళ్లపల్లి రవి, పెద్ది పర్శరం గౌడ్, బుర్ర బబ్లు, చెక్కేపల్లి శెంకర తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.ఇబ్బందులు పడ్డ రైతాంగం

**పాపన్నపేట,మే,15,మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేటమండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పల మధ్య వర్షం నీరు చేరింది.ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచడంతో ధాన్యం కొంత మేరా తడిసింది.నీటిని తొలగించేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు.వర్షంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలిగింది.

## అంకితభావంతో నాణ్యమైన విద్యను అందించాలి







### రానున్న విద్యా సంవత్సరంలో మరిన్ని విభిన్న కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మే 15** ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే కార్యక్ర మంలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విభిన్న అంశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో నిర్వహిస్తున్నారు. మొదటి దఫాలో 500 మంది ఉపాధ్యాయులకు ఈనెల 13 నుండి 17 వరకు శిక్షణ కొనసాగుతోంది. గురువారం ఈ కార్యక్ర మానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన బోధనాపరమైన బాధ్యతలే కాకుండా విద్యార్థుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉన్నాయని అన్నారు. వృత్తి నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్య మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు బోధించాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ విద్యార్థుల కోసం అనేక విభిన్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ మరిన్ని కొత్త సేవలను ఆవిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేలా చూస్తామని వివరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, రక్షణ చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు చదువుతో పాటు సంరక్షణ చర్యలను కూడా తెలియజేయవచ్చని, నేరాలు జరగకుండా అరికట్టవచ్చని సూచించారు. నిత్యం విద్యార్థులను గమనిస్తూ చెడుదోవ పట్టకుండా కాపాడాలని, వారిని నిత్యం పలకరిస్తూ విద్యార్థుల్లో అకస్మాత్తుగా కలిగే మార్పులను గమనించాలని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా వారిని కాపాడాలని, రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన పంటివి వారికి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పోక్సో, యాంటీ డ్రగ్, ట్రాఫిక్, డిజిటల్ అరెస్ట్ వంటి విషయాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను పరిశీలించిన ఆర్జెడి సత్యనారాయణరెడ్డి



**కరీంనగర్, మే 15** ఐదు రోజులుగా ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాల కొత్తపల్లిలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న శిక్షణా తరగతులను గురువారం వరంగల్ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి పరిశీలించారు. వారు శిక్షార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాశాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగానే ఈ శిక్షణా తరగతులు నిర్వహించ బడుతున్నాయని తెలిపినారు. ఈ శిక్షణా తరగతులను కింది స్థాయి ఉపాధ్యాయులవరకు చేర్చవలసిన బాధ్యత జిల్లా స్థాయి రిసోర్స్ పర్సనల్ పైన ఉందని ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించినారు. శిక్షణ సమయంలో ఆకర్షణీయంగా ఉండే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కోసము తయారు చేసుకోవాలని సూచించినారు జిల్లా స్థాయిలో అన్ని మండలాలలో శిక్షణా తరగతుల సమయము మరియు శిక్షణ తరగతుల టైం టేబుల్ ఒకే విధంగా ఉండేలా జిల్లా స్థాయిలోనే తయారు చేసుకోవాలని తెలియజేసినారు. శిక్షణా తరగతుల పట్ల సకారాత్మక ధోరణి అవలంబించాలని ప్రతి ఉపాధ్యాయుడు అప్డేట్ అవుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.వి.ఎస్ జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు, ఆనందం, మహేశ్వర్ రెడ్డి గారలతో పాటుగా శిక్షార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగ పెల్లి బిక్షపతిని

### పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి, మే 15** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి టౌన్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జంగపల్లి బిక్షపతి రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడడం జరిగింది. గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని చెప్పిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గజభింకార్ రాజన్న, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సీనియర్ నాయకులు పడిగల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బండి జగన్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరు రామాగౌడ్, కేటీఆర్ సేన మండల అధ్యక్షులు నందగిరి భాస్కర్ గౌడ్, తంగళ్ళపల్లి టౌన్ బీఆర్ఎస్ నాయకులు క్యారం జగత్ కుమార్, బాను మూర్తి, నేరల్ల అనిల్ ఉన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో జర్నలిస్ట్ శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ మే 15 వెదర్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ పట్టణ ములోని జర్నలిస్ట్ కాలనీలో సీనియర్ పాత్రికేయులు వరాల శ్రీకాంత్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్ట్ శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు.జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరడం సంతోషంగా వుందని అభినందించారు.జర్నలిస్ట్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ పట్టణ అధ్యక్షుడు మామిడ్ల ఆంజనేయులు హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి సిద్దిరాములు మాజీ ఎంపిటిసి రాములు పలువురు నేతలు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు

### మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి



**పాపన్నపేట మే 15 మెదక్ టుడే న్యూస్** పాపన్నపేట మండలం పరిధిలోని తమ్మాయ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గొల్ల. శ్రీశైలం కూతురు భవాని వివాహం కిరణ్ తో మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్ లో గురువారం జరిగింది. ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి వీరితోపాటు మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, తాజా మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగ రెడ్డి, మల్లేశం, నాయకులు అనిల్ రెడ్డి, బాబా గౌడ్,సాయిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం విద్యా ప్రగతి పై పెద్దపీట వేస్తుందని





### తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ తెలిపారు

**మెదక్ మే 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో మైనారిటీ సంక్షేమం, విద్యా ప్రగతిని కమిషన్ సభ్యులు కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కళాశాలలు, పాఠశాలల్లో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు సాధించిన పోస్టర్స్ ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ తో కలిసి ఆవిష్కరించారు.

## ధాన్యం ఎగుమతిలో లారీల సంఖ్య పెంచి రైతులకు సహకరించాలని





### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లారీ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

**మెదక్ మే 15 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్, లారీ కాంట్రాక్టర్లతో ధాన్యం ఎగుమతి లారీలు సంఖ్య పెంపుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని , లారీ కాంట్రాక్టర్లు ఎక్కువ లారీలను పంపి కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని లోడింగ్ చేసుకుని మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ,రైతులకు సహకరించాలన్నారు .ఈ కార్యక్రమ ంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక నిల్వలు సీజ్



**పాపన్నపేట,మే,15,మెదక్ టుడే న్యూస్:** మండల పరిధిలోని ఆరేపల్లిలో మంజీరా నది నుండి అక్రమంగా రవాణా చేసి నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను రెవెన్యూ అధికారులు గురువారం సీజ్ చేశారు.ఆర్ఐ నాగరాజు తెలిపిన వివరాలు.గ్రామ శివారులో ఉన్న మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసి గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాల్లో ఇసుక కుప్పలను నిల్వ చేస్తున్నారు.సమాచారం రావడంతో ఆర్ఐ నాగరాజు సిబ్బందితో అక్కడికి చేరుకొని తనిఖీలు చేపట్టారు.పంట పొలాల వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 12 కుప్పలలో 25 ట్రాక్టర్ల లోడ్ ఉన్న ఇసుకను సీజ్ చేశారు.తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ఎంఈఓ నీరజ

### క్యాంపు ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేసిన ఐ అయిత పరంజ్యోతి





**చేగుంట,మే,15,మెదక్ టుడే న్యూస్:** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికే ప్రభుత్వం చే యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులు నిర్వహించినట్టు మండల విద్యాధికారి నీరజ మేడం తెలిపారు. గురువారం రోజు చేగుంట మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యంగ్ ఇండియా సమ్మర్ ముగింపు క్యాంపులో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు, యోగ, అల్లికలు, డాన్స్, పెయింటింగ్, నేర్చుకోవడం జరిగిందని, హాజరైన విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని, విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీయడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ఉపయోగపడిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ విధమైన క్యాంపుల్లో విద్యార్థులు పాల్గొని మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఈ క్యాంపులో నేర్చుకున్న ప్రతి ఒక్కటి ఫీచర్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రఘుపతి, ఎం ఐ ఎస్ వినోద, శిక్షకులు కరణం శ్రీదేవి, గీత, రేణుక, తదితరులు పాల్గొన్నారు

## వన దుర్గమ్మను దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే



**పాపన్నపేట,మే,15,మెదక్ టుడే న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆమె పేర ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు.

# రైతుల అకౌంట్లలోకి త్వరలోనే ఆ డబ్బు..




**హైదరాబాద్:**ఆరుగాలం కష్టించి పంటలు పండించిన రైతన్నలకు అకాల వర్షాలు తీవ్ర నష్టం చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల కారణంగా కూడా చాలామంది రైతన్నలు పంట నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని దీనంగా ఎదురు చూస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి కూడా రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.కీలక ప్రకటన చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులకు ఊరట కలిగించే కీలక విషయాన్ని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో ముఖ్యంగా వరి, మొక్కజొన్న సాగు చేసిన రైతులు అకాల వర్షాల కారణంగా పంట నష్టంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సత్వరమే పరిహారం అందేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పంట నష్ట పరిహారాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.రైతుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందితెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల చాలా సానుకూలంగా ఉంటుందని, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గతంలో కూడా అకాల వర్షాలతో పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించిందని గుర్తు చేశారు.ఎకరానికి రూ. 10000 చొప్పున నష్టపరిహారం ఇచ్చినట్టుగా పేర్కొన్న ఆయన ఈ సంవత్సరం కూడా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని తెలిపారు. అయితే పంట నష్టపోయిన రైతులకు పరిహారం విషయంలో మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. అకాల వర్షాలతో ఇటీవల పంట నష్టపోయిన రైతన్నలు పరిహారం కోసం, ప్రభుత్వ ప్రకటన కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

# టీటీడీకి భారీ విరాళం ఇచ్చిన ఎన్ఆర్ఐ..



**తిరుమల:**అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ఎన్నారై భాగవతుల ఆనంద్ మోహన్, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్టులకు భారీ విరాళాలు అందజేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుని తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో కలిసి విరాళాల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆయన సేవా మనోభావాన్ని కొనియాడారు. తిరుమల శ్రీవారి సేవలో భాగంగా ఎన్నారైలు ఇటువంటి విరాళాలు ఇవ్వడం పట్ల దేవస్థానం కృతజ్ఞతలు తెలిపింది.ఆనంద్ మోహన్ రూ.1,40,05,696 విలువైన విరాళాలను పలు ట్రస్టులకు పంపిణీ చేశారు. వాటిలో..మరోవైపు తిరుమలలో దర్శనాలకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. మే 15వ తేదీ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల లేఖలకు మాత్రమే తాత్కాలికంగా తిరిగి అనుమతిని ఇవ్వనున్నట్టు టీటీడీ ప్రకటించింది.నూతన మార్గదర్శకాలు..సిఫార్సు లేఖలు తప్పనిసరిగా ప్రామాణిక లెటర్‌హెడ్ పై ఉండాలి.సంబంధిత అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండాలి.ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజాప్రతినిధులకు మాత్రమే వర్తించనుంది.ఇతర రాష్ట్రాల నాయకులు, ప్రముఖుల లేఖలు పరిగణనలోకి తీసుకోబడవు.

# పర్వతాలెక్కి తిరిగిరాని లోకాలకు భారతీయ ఇంజినీర్



**అమెరికా:**అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంలో ఒక హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. నార్త్ క్యాస్కేడ్స్ పర్వత శ్రేణిలో సాహస యాత్రకు వెళ్లిన నలుగురు సభ్యుల బృందం ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో భారత సంతతికి చెందిన 48 ఏళ్ల విష్ణు ఇరిగిరెడ్డితో పాటు మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ప్రాణాలతో బయటపడిన మరొక యువకుడి పరిస్థితి కూడా విషమంగా ఉంది. ఈ వార్త సియాటెల్‌లోని భారతీయ సమాజంలో తీవ్ర విషాదాన్ని నింపింది.సియాటెల్‌కు చెందిన విష్ణు ఇరిగిరెడ్డి అక్కడి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ 'ఫ్లూక్ కార్పొరేషన్'లో ఇంజినీరింగ్ విభాగానికి ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన తన ముగ్గురు స్నేహితులు టిమ్ న్గుయెన్ (63), ఒలెక్సాండర్ మార్టినెంకో (36), ఆంటన్ త్సెలిక్‌లతో (38) కలిసి నార్త్ ఎర్లీ వింటర్స్ స్పైర్స్ ప్రాంతంలో పర్వతారోహణకు వెళ్లారు. వారు పైకి ఎక్కుతుండగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తుఫాను వస్తుందని గ్రహించిన వారు వెంటనే వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నారు. కానీ విధి మరోలా తలచింది. వారు కిందకు దిగుతున్న సమయంలో వారి సేఫ్టీ త్రెడ్ (యాంకర్ పాయింట్) ఒక్కసారిగా తెగిపోవడంతో దాదాపు 200 అడుగుల లోతులో పడిపోయారు.ఈ ప్రమాదంలో త్సెలిఖ్ అనే యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. తీవ్ర గాయాలపాలైనప్పటికీ, అతడు సుమారు 64 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అధికారులకు ప్రమాదం గురించి తెలియజేశాడు. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు హెలికాప్టర్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీశాయి. గాయపడిన త్సెలిఖ్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిసు న్నారు. అతనికి అంతర్గత రక్తస్రావం, మెదడుకు గాయాలైనట్లు వైద్యులు తెలిపారు.భారత్‌కు చెందిన విష్ణు ఇరిగిరెడ్డి సియాటెల్‌లో స్థిరపడ్డారు. ఆయన గ్రేటర్ సియాటెల్‌లో ఒక పేరుగాంచిన టెక్ నిపుణుడిగా గుర్తింపు పొందారు. అంతేకాకుండా స్థానికంగా జరిగే అనేక కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొనేవారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విష్ణు పనిచేస్తున్న ఫ్లూక్ కార్పొరేషన్ కూడా ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన ఒక గొప్ప టీమ్ లీడర్ అని, ఆయన మరణం సంస్థకు తీరని లోటని పేర్కొంది.

# చదువురాని వారే టార్గెట్.. నకిలీ వీసాలతో విదేశాలకు



**హైదరాబాద్, మే 15:** చదవులేని వారిని టార్గెట్ చేసుకుని.. వారికి విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలుకుతారు. వారి దగ్గర నుంచి లక్షలు వసూలు చేస్తారు. నకిలీ వీసాలు సృష్టించి విదేశాలకు పంపేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే వీరి ఆగడాలకు చెక్ పెట్టారు పోలీసులు. శంషాబాద్‌లో నకిలీ వీసాల ముఠాను ఎయిర్‌పోర్టు, ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. చదువులేని వారిని విదేశాలకు పంపుతున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ వీసాలతో ఇద్దరు కార్మికులు విదేశాలకు వెళ్లేందుకు సిద్ధం కావడంతో పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అలాగే నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఇద్దరు సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 14 నకిలీ వీసాలను సీజ్ చేశారు. నకిలీ వీసా ముఠాలతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గతంలో కూడా వీళ్లు చాలా మందిని తెలంగాణ నుంచి నకిలీ వీసాలతో విదేశాలకు పంపేందుకు ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి ఒక్కొక్కరి వద్ద నుంచి లక్షలు వసూలు చేసి వాళ్లను విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నకిలీ వీసాలతో దేశం దాటించాలని ప్రయత్నం చేశారు. దీనిపై ఎయిర్‌పోర్టు పోలీసులకు, ఎస్వోటీ పోలీసులకు సమాచారం రావడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఎవరెవరిని ఈ విధంగా పంపించారనే అంశంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.తెలంగాణలో చాలా మంది చదువురాని వాళ్లను విదేశాల్లో ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడుతున్న సంఘటనలు వరుసగా వెలుగు చూస్తుండటంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. ఎట్టకేలకు నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారిద్దరినీ కూడా కస్టడీలోకి తీసుకుని విచారిస్తే మరికొన్ని కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

# సరస్వతీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు



**భూపాలపల్లి:**సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో మొదలైన ఈ పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. ఈ నెల 26వ తేదీ వరకు ఈ పుష్కరాలు కొనసాగనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల కోసం ఏపీ, తెలంగాణ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసాయి. ప్యాకేజీలు ప్రకటించాయి.తెలంగాణలో సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. మే15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు పన్నెండు రోజుల పాటు ఈ పుష్కరాలు జరుగనున్నాయి. రోజుకూ 40 నుంచి 50 వేల మంది భక్తులు పుష్కరాలకు వస్తారని అంచనా వేశారు. పుష్కరాల కోసం రూ. 35 కోట్లతో రేవంత్ ప్రభుత్వం ఏర్పాట్లను చేపట్టింది. తెలంగాణ ఆర్టీసీ 33 జిల్లాల నుంచి 220 ప్రత్యేక బస్సులను నడుపనుంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. అదే విధంగా ఏపీఎస్ఆర్టీసీ సైతం ఈ పుష్కరాల కోసం ప్రత్యేక బస్సులను ప్రకటించింది. ప్యాకేజీలను ఖరారు చేసింది. కాళేశ్వరం, త్రివేణి సంగమ యాత్రకు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. కాగా, సూపర్ లగ్జరీ బస్సుల్లో రూ.1999, ఇంద్ర ఏసీ బస్సులో రూ.2599 టికెట్ ధరగా నిర్ణయించారు. ఇవి బస్సు ఛార్జీలు మాత్రమేనని, భోజనం, ఇతర వసతులు భక్తులే చూసుకోవాలన్నారు. భక్తులు తమ సీట్లను ఆన్‌లైన్‌లో (%ఖుజూంటీఎశీఅశ్రీఱఅవ.ఱఅ%), సమీప బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ అధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకోవచ్చు. ఈ బస్సులు 16న రాత్రి 10 గంటలకు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో బయలుదేరి ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి మీదుగా మరుసటి రోజు ఉదయం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటాయి.భక్తులు పుష్కర స్నానం చేశాక, ముక్తేశ్వర స్వామి దర్శనం అనంతరం ధర్మపురిలోని లక్ష్మీనరసింహస్వామి, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజన్న ఆలయాలను దర్శించుకొని రాత్రి అక్కడే బస చేయాలి. మూడో రోజు ఉదయం వరంగల్‌లోని భద్రకాళి దేవాలయం,
వేయి స్తంభాల గుడి, రామప్ప ఆలయ సందర్శన తర్వాత నాలుగో రోజు ఉదయం విజయవాడకు చేరు కుంటాయి. వివరాలకు 80742 98487, 93903 98475 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# బంగారం ప్రియులకు పండుగలాంటి వార్త భారీగా బంగారం ధరల పతనం



**హైదరాబాద్:**బంగారం ప్రియులకు పండగలాంటి వార్త. బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు విపరీతంగా పెరిగిన బంగారం ధరలతో బంగారం షాపుల వంక చూడడమే మానేశారు. అయితే ప్రస్తుతం మళ్ళీ తగ్గుతున్న ధరలతో బంగారం కొనుగోలు పైన ఆసక్తి చూపిస్తున్నారు. దేశంలో నేడు బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి.భారీగా తగ్గుతున్న బంగారం, వెండి ధరలునిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 96 వేల 60 రూపాయలు ఉండగా, మే 15 నేటికి 2130 రూపాయలు తగ్గి 93,930 రూపాయలకు చేరింది. ఇక వెండి ధర మే 14న కిలో 99 వేల 100 రూపాయలు ఉండగా, మే 15 నాటికి 2320 రూపాయలు తగ్గి 96 వేల 780 రూపాయలకు చేరింది.ఇక ప్రస్తుతం భారతదేశంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86 వేల 100 రూపాయలుగా ఉంది. నిన్నటి కంటే 1950 రూపాయల మేర ధర తగ్గింది. ఇటు 24 క్యారెట్ల బంగారం ధర 2130 రూపాయలు తగ్గి 93,930 రూపాయలకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86 వేల 250 రూపాయలుగా ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 94,080 రూపాయలుగా ఉంది.ముంబై, తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలిలాదేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86, 100 రూపాయలు గానూ, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 93,930 రూపాయలు గాను ప్రస్తుతం అమ్ముడవుతోంది. ఇక తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 86 వేల వంద రూపాయలు గానూ, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 93,930 రూపాయలు గాను ప్రస్తుతం కొనసాగుతుంది.ఇక మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధరలు తగ్గుతున్నాయి బుధవారం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3232 డాలర్లు ఉండగా నేడు 82 డాలర్లు తగ్గి 3150 కి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్ తో పాటు దేశీయ మార్కెట్లలో కూడా బంగారం ధర తగ్గుదల బంగారం ప్రియులకు కాస్త రిలీఫ్ అని చెప్పాలి.

# దండి కొడుతున్న వానలు ఏపీలో ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక



**అమరావతి :**ఏపీ జిల్లాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఓవైపు ఎండలు.. మరోవైపు వానలు దంచికొడు తున్నాయి. కోస్తా.. సీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగుతండగా .. మరి కొన్ని ఏరియాల్లో వర్షాలు కొనసాగుతున్నాయి. కాగా, వాతావరణ శాఖ కీలక హెచ్చరిక చేసింది. అటు అండమాన్ ను తాకిన నైరుతి రుతుపవనాలు ఈ నెల 27న కేరళను తాక నున్నాయి. జూన్ 10 నుంచి తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది.ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తా జిల్లాల్లో ఎండలతో పాటుగా వర్షాలు కురుస్తున్నాయి. అనేక జిల్లాల్లో ఈదురు గాలులతో వర్షాలు రావటంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలకు పంటలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి వాగు ఉధృతి పెరగడంతో ఒక్కసారిగా ఇళ్లల్లోకి నీరు చేరింది. కక్కలపల్లి మండలం ప్రజాశక్తి నగర్, రాప్తాడు మండలం కందుకూరు సమీపంలో ఉన్న సీపీఐ కాలనీలో నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరింది. ఇంటి నుంచి బయటకు రాలేక కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. వేసుకునే దుస్తుల నుంచి తినే ధాన్యం వరకు తడిసిపోయాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీటి ఉధృతి అధికమవుతుండటంతో ఇళ్లల్లో ఎవరు ఉండకూడదని హెచ్చరికలు జారీ చేశారు. నీటి ప్రవాహం తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం సిద్దుగూరిపల్లిలో వర్షం బీభత్సం సృష్టించింది. సిద్దుగూరిపల్లిలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కదిరి– పులివెందుల ప్రధాన రహదారిపై రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో బుధవారం రాత్రి ఈదురుగాలితో కూడిన భారీ వర్షం కురిసింది. పిడుగులు పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో విపత్తుల నిర్వహణ సంస్థ ముందస్తు హెచ్చరికలను ప్రజలకు పంపుతోంది.

# తిరుమలలో మళ్లీ మొదలు భక్తులకు ఇక



**తిరుమల:** టీటీడీ మరో అరుదైన అవకాశం కల్పించింది. ప్రస్తుతం వేసవి సెలవుల్లోనూ తిరుమల లో రద్దీ సాధారణంగా ఉంది. రద్దీ కారణంగా జూలై 15 వరకు నిలుపుదల చేసిన వీఐపీ సిఫారసు లేఖలను .. ఇప్పుడు రద్దీ తగ్గటంతో తిరిగి పునరుద్ధరించారు. నేటి నుంచి సిఫారసు లేఖలను టీటీడీ అనుమతిస్తోంది. రేపు (శుక్రవారం) నుంచి బ్రేక్ దర్శనాలు కేటాయించనున్నారు. కాగా, ఇదే సమయంలో టీటీడీ యువత కోసం మరో నిర్ణయం అమలు చేస్తోంది. టీటీడీ నిర్దేశించిన విధంగా చేస్తే.. కుటుంబం మొత్తానికి వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయించనున్నారు.
లేఖల పునరుద్ధరణతిరుమలలో వేసవి రద్దీ ఎక్కువగా ఉంటుందని టీటీడీ అంచనా వేసింది. ఫలితంగా జూలై 15 వరకు బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. సిఫారసు లేఖలను నిలుపుదల చేసింది. ప్రోటోకాల్ పరిధి లో ఉన్న వారికి మాత్రమే అవకాశం కల్పించింది. అయితే, టీటీడీ అంచనా వేసిన విధంగా వేసవి రద్దీ ఈ సారి కనిపించటం లేదు. దీంతో.. తాత్కాలికంగా తిరిగి సిఫారసు లేఖలను పునరుద్దరిస్తూ టీటీడీ నిర్ణయించింది. నేటి నుంచి తిరిగి సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నారు. రేపటి నుంచి అవ కాశం మేర బ్రేక్ దర్శనాలు కల్పిస్తామని టీటీడీ వెల్లడించింది. ఇది తాత్కాలిక నిర్ణయంగా పేర్కొంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాలు ఉంటాయని టీటీడీ వెల్లడించింది.రామకోటి తరహాలో గోవింద కోటిని ఎవరైతే రాస్తారో వారికి, వారి కుటుంబసభ్యులకు వీఐపీ దర్శనాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రవేశపెట్టినా, ఇప్పటివరకూ పెద్దగా ప్రచారంలో లేదు. 25 ఏళ్లు, లేదా అంతకంటే తక్కువ వయసున్న వారు ఈ గోవింద కోటి రాసేందుకు అర్హులు. వారు 10,01,115 సార్లు గోవింద కోటి రాస్తే వారితో పాటు కుటుంబ సభ్యులందరికీ వీఐపీ బ్రేక్?దర్శనం చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు ఎక్కడపడితే అక్కడ దొరకవు. కేవలం టీటీడీ సమాచార కేంద్రాలు, పుస్తక విక్రయ కేంద్రాలు, ఆన్?లైన్?లోనే గోవింద కోటి నామాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పుస్తకం ఒక్కోటి 200 పేజీలు ఉంటాయి. ఇందులో 39,600 నామాలు రాసుకో వచ్చు .కుటుంబం మొత్తానికి బ్రేక్ఇలా 10,01,116 గోవిందకోటి నామాలు పూర్తి చేయడానికి దాదాపు 26 పుస్తకాలు అవసరం అవుతాయి. కోటి నామాల పుస్తకాలను రాయడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని టీటీడీ అంచనా వేసింది. ఈ గోవిందకోటి నామాలను రాయడం పూర్తి చేసిన వారు వాటిని తిరుమలలోని టీటీడీ పేష్కార్?కార్యాలయంలో అందిస్తే, వారికి మరుసటి రోజు వీఐపీ బ్రేక్?దర్శనం కల్పిస్తామని పేష్కార్? రామకృష్ణ తెలిపారు. యువతలో ఆధ్యాత్మి కం పెంచడానికి, అలాగే సనాతన ధర్మంపై ఆసక్తిని కల్పిం చడా నికి టీటీడీ కొత్త ఆలోచన చేసింది. మొదటిసారిగా గోవిందకోటి నామాల పుస్తకాన్ని కర్ణాటకకు చెందిన కీర్తన గతేడాది ఏప్రిల్?లో పూర్తి చేశారు. బెంగళూరులో ఇంటర్?పూర్తి చేసిన ఆమె 10,01,116 సార్లు గోవింద నామం రాసి టీటీడీకి సమర్పి ంచారు.

# ఉచిత బస్సు... అచ్చన్న కూడా ప్రకటించేశారు



**కర్ణాటక:**ఉచిత బస్సు మహిళలకు అన్నది తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో ఇచ్చిన ఒక అందమైన హామీ. అది కర్ణాటకలో సక్సెస్ అయిన పవర్ ఫుల్ హామీ దాంతో తెలంగాణాలోనూ కాంగ్రెస్ అచ్చెం అలాగే వాడేసింది. అక్కడా సూపర్ సక్సెస్ అయింది. దాంతో ఏపీలో ఎన్నికల వేళ టీడీపీ మేనిఫేస్టోలో పెట్టింది. అది కాస్తా జనాలకు వీర లెవెల్ లో రీచ్ అయి బంపర్ సక్సెస్ అయింది.ఇలా హామీ అయితే సక్సెస్ అయింది అమలులో మాత్రం ఒక ఏడాది కాలం లేటు ఉచిత బస్సు అన్నట్లుగా ఏపీలో సీన్ ఉంది. ఉచిత బస్సు కర్ణాటకలో తెలంగాణాలో వెంటనే స్టార్ట్ అయి సూపర్ ఫాస్ట్ గా రోడ్ల మీద పరుగులు తీసింది. అయితే ఏపీలో మాత్రం అది ఇంకా ఔటర్ దగ్గరే ఆగిపోతోంది.దానికి కారణాలు ఉన్నాయి. కర్ణాటక తెలంగాణాలలో రాష్ట్రమంతటా ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పించారు. దాంతో ఖజానాకు తడిసి మోపెడుగా భారం అయింది. ఏపీలో చూస్తే ఈ రెండు రాష్ట్రాలలో అధ్యయనం చేశారు. ఆ మీదట తాపీగా అమలు చేయాలని చూశారు. ఇక రాష్ట్రమంతటా కాదు, జిల్లాలకే అని ఒక షరతు పెట్టినట్లుగా ప్రచారంలో ఉంది.
ఆ జిల్లాలలో కూడా కొత్తగా కొన్ని బస్సులు కొని వాటిలోనే ఉచిత సర్వీస్ అమలు చేయాలని చూస్తున్నారు. దాంతో ఇది చాలా ఆలస్యం అవుతోంది. ఎంత కాదనుకున్నా ఉచిత బస్సు ఏపీలో కూడా వందల కోట్ల రూపాయలలోనే భారం అయ్యేలా ఉంది. దానికి అదనపు బస్సులు అదనపు సిబ్బంది ఉండాలి. అందుకే ఈ పథకం రోడ్డు ఎక్కడానికి చాలా కష్టం అవుతోంది.
ఇక ఉచిత బస్సు పథకం రేపో మాపో అంటూ గత ఏడాదిగా స్టేట్మెంట్ ఇవ్వని కూటమి మంత్రి లేడనే చెప్పాలి. సంబంధిత రవాణా శాఖ మంత్రితో పాటు అంతా వచ్చే నెల నుంచే ఉచిత బస్సు పథకం అమలు అని ప్రకటనలు ఇచ్చుకుంటూ పోయారు. తీరా చూస్తే అవి వర్కౌట్ కాలేదు. దాంతో జనాలలో మొదట్లో ఉన్న ఆసక్తి కస్తా ఆ తర్వాత లేకుండా పోయింది.ఇక ఉగాది నుంచి ఉచిత బస్సు పథకం అని కూడా ఒక స్టేట్మెంట్ వచ్చింది. ఆ తరువాత నుంచి ఎవరూ ఆ వైపుగా ఆలోచించడం లేదు. దాదాపుగా ఈ పథకం గురించి ఇచ్చారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..